GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 300 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : జూన్-21-2024 | పేజీలు : 3

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఆదుకోవాలి : దేవీ ప్రసాద్



**టీ మీడియా, జూన్ 20, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ఆ పార్టీ పక్కన పెట్టేసింది అని బీఆర్ఎస్ సీనియర్ నేత దేవీ ప్రసాద్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పింది. కానీ బ్రాహ్మణ పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. విదేశాల్లో చదువుతున్న బ్రాహ్మణ విద్యార్థులు స్కాలర్‌షిప్ రాక ఇబ్బందులు పడుతున్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి అని దేవీ ప్రసాద్ డిమాండ్ చేశారు

బ్రాహ్మణుల్లో చాలా మంది నిరుపేదలు : సురభి వాణిదేవి

విదేశాల్లో ఉన్న బ్రాహ్మణ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్ విడుదల చేసి ఆదుకోవాలి. బ్రాహ్మణుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారు. వారి దగ్గర మేధాసంపత్తి తప్ప ఆస్తులు లేవు. ప్రభుత్వాలు మారితే పథకాలు మంచిగా అమలు కావాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం మారితే పథకాలు ఆగిపోతున్నాయి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సింగరేణిని కాపాడుకుందాం

- అఖిలపక్షం తో ప్రధాని వద్ద కు
- ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కమంత్రి తుమ్మ ల
- దొంగే... దొంగ,దొంగ అన్నట్లుగా బి ఆర్ ఏస్ వ్యవహారం




**టీ మీడియా,జూన్ 20,ఖమ్మం బ్యూరో :**

సింగరేణిని కాపాడుకోవడానికి అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలుస్తామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,మంత్రి తుమ్మ ల నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరం లొ జరిగిన విలెకరు లొ మాట్లాడారు.దొంగే, దొంగ,దొంగ అని అర్చినట్లు గ బి ఆర్ ఎస్ వ్యవ హారం ఉంది అన్నారు.శ్రావణపల్లి బొగ్గు గనులను కేంద్రం వేలం వేస్తోందని ఈ విషయమై కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలుస్తామన్నారు. ఖమ్మంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ%ూ% సింగరేణి, బొగ్గు గనులపై బీఆర్ఎస్ నేతల తీరు దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉందన్నారు. గనుల వేలం సమయంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల వ్యాఖ్యలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని మండిపడ్డారు.సింగరేణి సంస్థలో 42 వేల మంది రెగ్యూలర్, 6 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సంస్థ ద్వారా 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణి తన ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయిందని అన్నారు. ఏనాడు ఉద్యోగులను పట్టించుకోని గత ప్రభుత్వం ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు. 2031-32 వరకు బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని సింగరేణి నిలబెట్టుకోవాలన్నా.. ఉద్యోగుల మనుగడ కొనసాగాలన్నా కేంద్రం నిర్వహించే గనుల వేలంలో సింగరేణి యాజమాన్యం తప్పనిసరిగా కొత్త బొగ్గు గనులను సొంతం చేసుకోవాల్సిందేనని అన్నారు. లేని పక్షంలో సింగరేణి సంస్థ చరిత్రలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న కోల్ బ్లాక్స్ అన్నింటిని కూడా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఇస్తే బాగుండేది అన్నారు.

కానీ, 2015 సంవత్సరంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ డెవెలప్‌మెండ్ రెగ్యూలేషన్ యాక్ట్-1957 యాక్ట్‌లో సవరణ తీసుకొచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులను అన్నింటిని ప్రభుత్వ రంగ సంస్థకు నేరుగా ఇవ్వకుండా.. వేలంపాట ద్వారా ప్రైవేటు రంగ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేసిందన్నారు. మైన్స్ అండ్ మినరల్స్ డెవెలప్‌మెండ్ రెగ్యూలేషన్ యాక్ట్-1957 యాక్ట్‌లో సవరణ బిల్లుకు పార్లమెంటులో ఆనాడు బీఆర్ఎస్ కూడా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తీరు దొంగే.. దొంగ దొంగ అన్నట్లుగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.

బొగ్గు గనుల వేలం సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మాటలు రాష్ట్రానికి మంచివి కాదన్నారు. దేశంలో ఉన్న బొగ్గు గనులను ప్రభుత్వ సంస్థలకు దక్కకుండా చేయాలని బీజేపీ చట్టం తీసుకు వచ్చిందని ఆరోపించారు. అందుకే బొగ్గు గనులు పొందాలంటే వేలంలో పాల్గొనాలని షరతు విధించిందన్నారు.అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం మా ప్రాంతంగనులు మాకు ఇవ్వండి అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు అన్నారు.

ఇటీవల వేలం పాటలో పెట్టిన సత్తుపల్లి కోయగూడెం ఓపెన్ కాస్ట్ గనుల వేలంపాటదారులు ఇప్పటివరకు ఆ గనులను చేపట్ట లేదు కనుక వాటిని సింగరేణి సంస్థకు కేటాయించాలని కోరుతున్నాం. 2015లోమైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ కు సవరణ చేసినప్పుడు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని, ఇప్పుడు దానికి భిన్నంగా వేలం పాటలు నిర్వహించకూడదు అంటున్నారని ఇది చాలా విడ్డూరం గా ఉందన్నారు.

వేలంపాటలో పాల్గొనకూడదు అని ఒకపక్క నిర్ణయం తీసుకొని సింగరేణిని పక్కకు ఉంచిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు, తమకు అత్యంత సన్నిహిత మైన ఆరో, అవంతిక సంస్థలకు కోయగూడెం సత్తుపల్లి బ్లాకులు దక్కే విధంగా ఏర్పాటు చేశారు అన్నారు ..ఇక్కడ వేలంపాటలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకొని ఒడిస్సాలో మాత్రం వేలంపాటలో పాల్గొనాలని నిర్ణయించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం ఇకనైనామానుకోవాలని ,

వారి పాలనలో సింగరేణి విధ్వంశానికి గురైందని, గనులు మూతపడ్డాయని కొత్త గనులు రాలేదని కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది అన్నారు .సింగరేణి సంస్థను, సింగరేణి ఆస్తులను, సింగరేణి ప్రాంత కొత్త గనులను కాపాడుకోవడం కోసం తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ,ఇప్పటికే గత ప్రభుత్వ బొ గ్గు శాఖ మంత్రి నీ తానుకలిసానని ఇప్పుడు కూడా ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి నీ అవసరమైతే ప్రధానినీ కలవడానికి వేడుకోవడానికిసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.విలేకరుల సమావేశం లొ ఎమ్మెల్యే లు కూనం నేని సాంబ శివ రావు, డాక్టర్ రాగమయి, రాందాస్ నాయక్,కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# 34కి చేరిన కల్తీసారా మృతులు

## -బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షలు నష్టపరిహారం

**టీ మీడియా, జూన్ 20, చెన్నై : తమిళనాడు కల్లాకురిచిలో కల్తీసారా తాగి బుధవారం పదుల సంఖ్యలో మృతి చెందారు. తాజాగా ఈ ఘటనలో మృతుల సంఖ్య 34కి పెరిగిందని అధికారులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో 60 మందికి పైగా కల్లాకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై సిఎం స్టాలిన్ సీరియస్ అయ్యారు. ప్రత్యేకించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు సహాయాన్ని అందించేందుకు ఇద్దరు మంత్రులను కూడా నియమించారు. అలాగే ఈ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ. 10 లక్షలు, చికిత్స**





**పొందుతున్న వారికి రూ. 50 వేలు చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించారు.**

**కాగా, ఈ ఘటనపై స్టాలిన్ విచారణకు ఆదేశించారు. విచారణకు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి గోకుల్ దాస్ నేతృత్వంలో కమిటీని వేశారు. కల్తీసారా అంశంపై విచారణ జరిపి మూడు నెలల్లో నివేదికను సమర్పించాలని ఆయన ఆదేశించారు. మరోవైపు ఆయన అధికారులపై కూడా వేటు వేశారు. కల్లాకురిచి కలెక్టర్‌పై సిఎం స్టాలిన్ బదిలీ వేటు వేశారు. అదేవిధంగా ఆ జిల్లా ఎస్పీ సమయసింగ్ మీనాను సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో 9 మందిని కూడా సిఎం సస్పెండ్ చేశారు. ఇప్పటికే ఈ ఘటనకు కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.**

# ఇదే దేవుడి స్క్రిప్ట్..

- అమరావతిలో సీఎం చంద్రబాబు
- కూలిన ప్రజావేదిక నుంచే రాజధాని టూర్



**టీ మీడియా, జూన్ 20, అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం అమరావతిలో పర్యటించారు. రాజధాని ప్రాంతాన్ని చుట్టేసిన చంద్రబాబు.. అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కూలిన ప్రజావేదిక నుంచే చంద్రబాబు రాజధాని టూర్ మొదలు కాగా.. అక్కడ ప్రజావేదిక శిథిలాలను పరిశీలించారు. ఉద్దండరాయుడిపాలెంలో రాజధాని శంకుస్థాపన ప్రదేశాన్ని సందర్శించిన సీఎం.. అక్కడ సాష్టాంగ నమస్కారం చేశారు. ఫౌండేషన్ స్టోన్ దగ్గర ఫొటో గ్యాలరీని వీక్షించారు. ఐకానిక్ నిర్మాణాలన్నింటినీ పరిశీలించారు. రాయపూడిలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే క్వార్టర్స్ ,నిర్మాణదశలో ఉన్న భవనాలు.. నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. హైకోర్టు, సెక్రటేరియట్, జడ్జి క్వార్టర్స్ బిల్డింగులను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడారు.



గత ప్రభుత్వం ప్రదర్శించిన నిర్లక్ష్యం, విధ్వంసం పట్ల చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. రాజధాని ప్రాంతంలో ఐదేళ్లుగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేదన్నారు. కనీసం 70 నుంచి 80శాతం పనులు జరిగిన భవనాలను కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజారాజధానిపై అనేక కుట్రలు, విషప్రచారాలు చేసి బ్రాండ్ దెబ్బతినేలా గత ప్రభుత్వం ప్రవర్తించిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అమరావతి రైతులు 1631 రోజులు పోరాటం చేశారని.. ఇది ప్రపంచంలో ఒక చరిత్ర అంటూ పేర్కొన్నారు.ఏపీలో %ూ% అంటే అమరావతి.. %ూ%అంటే పోలవరం అని.. అమరావతి, పోలవరమే ప్రాధాన్యతగా గతంలో తాము పనిచేశామంటూ సీఎం చంద్రబాబు వివరించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందని.. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ఏం చేస్తాడో ఐదేళ్లు మనం చూశామన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో గత ప్రభుత్వం పాలన ప్రారంభించింది.. భవిష్యత్ తరాల కోసం రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తా అంటూ పేర్కొన్నారు.5 కోట్ల మంది ఆంధ్రులకు అమరావతి చిరునామా.. అమరావతి అంటే సంపద సృష్టించే కేంద్రం అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిపై ఎన్నో కుట్రలు, విషప్రచారం చేశారని.. ఈ స్థల మహత్యమే అమరావతిని కాపాడిందన్నారు. సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులకు దక్కుతుందన్నారు. రైతులు 1631 రోజులు పోరాటం చేశారని.. 1о6о3о1 =11, వైసీపీకి 11 సీట్లే వచ్చాయి.. ఇదే దేవుడి స్క్రిప్ట్ అంటూ చంద్రబాబు వివరించారు.

# మనం ఓడిపోలేదు..

## గౌరవంగా ప్రజల్లోకి వెళ్లొచ్చు..

- వైసీపీ శ్రేణులతో వైఎస్ జగన్





**టీ మీడియా, జూన్ 20,తాడేపల్లి:** ఎన్నికల ఫలితాలు చాలా ఆశ్యర్యానికి గురిచేశాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఇలాంటి ఫలితాలు చూసిన తర్వాత బాధ కలిగిందని తెలిపారు. తాడేపల్లిలోని వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో వైసీపీ శ్రేణులకు జగన్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఫలితాలను చూసిన తర్వాత శకుని పాచికల కథ గుర్తుకొచ్చిందని తెలిపారు. శకుని పాచికల మాదిరిగా ఎన్నికల ఫలితాలు వచ్చాయని.. కానీ ఆధారాలు లేకుండా మాట్లాడలేం అని అన్నారు.ఈ ఎన్నికల్లో 40 శాతం ఓట్లు మనకు వచ్చాయన్న విషయం మరిచిపోవద్దని వైసీపీ శ్రేణులతో జగన్ అన్నారు. 2019తో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయని తెలిపారు. ఆ పది శాతం జనాలు కూడా చంద్రబాబు మోసాలను, ప్రలోభాలను ఇట్టే గుర్తిస్తారని అన్నారు. ప్రతి కుటుంబానికి మనం చేసిన మంచి ఏంటో తెలుసుని.. విశ్వసనీయతకు మనమే చిరునామా అని అన్నారు. మనం చేసిన మంచే మనకు శ్రీరామరక్ష అని, మనం అందించే పాలనను ప్రజలు మరిచిపోరని చెప్పారు. 2029లో వైసీపీనే ప్రజలు అధికారంలోకి తెచ్చుకుంటారని అన్నారు.తనకు వయసుతో పాటు సత్తువ కూడా ఉందని జగన్ అన్నారు. చంద్రబాబు పాపాలు పండే కొద్దీ.. ప్రజలతో కలిసి చేసే పోరాటాల్లో తనతో ఎవరూ సాటిరారు అని చెప్పారు. అసెంబ్లీలో మనకు వచ్చిన సంఖ్యాబలం తక్కువే కాబట్టి.. అసెంబ్లీలో మనం చేసేది కూడా తక్కువే అని అన్నారు. అసెంబ్లీలో మనం ఏదో చేస్తామనో నమ్మకం లేదని.. అందుకే ప్రజలకు చేరువై పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు.టీడీపీకి ఓటు వేయలేదని దాడులు చేస్తున్నారని.. రెడ్ బుక్స్ అంటూ హోర్డింగ్‌లు పెడుతున్నారని మండిపడ్డారు. ఓడిపోయామన్న భావనను మనసులో నుంచి తీసేయాలని వైసీపీ శ్రేణులకు జగన్ సూచించారు. న్యాయంగా ధర్మంగా మనం ఓడిపోలేదని చెప్పారు. ప్రతి ఇంట్లో వైసీపీ చేసిన మంచి ఉందని.. ప్రతి ఇంటికీ కూడా తలెత్తుకుని పోగలమని తెలిపారు. చెప్పిన పని చేశాం కాబట్టి ప్రజల మధ్యకి గౌరవంగా వెళ్లగలుగుతామని సూచించారు. కాలం గడుస్తున్న కొద్దీ మన పట్ల అభిమానం వ్యక్తమవుతుందని, మళ్లీ రికార్డు మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అప్పటిదాకా మోసపోతున్న వారికి అండగా నిలబడాలని సూచించారు. కార్యకర్తలకు మనం ఎప్పుడూ తోడుగా ఉండాలన్నారు. దాడులకు గురైన వారికి భరోసా ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలను కలుస్తానని చెప్పారు.

# పేదల గూడుపై 'డబుల్' దందా

- వెలుగులోకి నయా మోసాలు
- సిబ్బందితో కలిసి లక్షల్లో అవినీతికి పాల్పడ్డ అధికారి



**టీ మీడియా, జూన్ 20, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఒక్కొక్కటిగా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. గతంలో పనిచేసిన ఓ అధికారి, తమ కార్యాలయ సిబ్బందితో కలిసి లక్షల్లో అవినీతికి పాల్పడ్డట్లు ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఏకంగా సీఎం కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ వద్దకు అవినీతి భాగోతం తీసుకెళ్లడంతో రహస్య విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క ఇళ్లు అక్రమంగా కేటాయింపునకు సుమారు రూ.3 లక్షల నుంచి రూ.6లక్షలు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు 'డబ్బుల్' బెడ్ రూం ఇళ్లలా మారాయి. ఇళ్ల పంపిణీ అంశంలో నిర్దిష్టమైన ప్రణాళిక అవలంబించకపోవడంతో అధికారుల అవినీతికి ఆసరాగా మారింది. నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో ఒక్కో ప్రాంతానికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి మరీ అమాయక ప్రజలను దోచుకున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా కేటాయించిన ఒక్కో ఇంటికి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని ప్రభుత్వానికి ఫిర్యాదుల వెల్లువెత్తుతున్నాయి.మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇందులో దివిటిపల్లి, వీరన్నపేట, మౌలాలిగుట్ట, ఏనుగొండ, క్రిస్టియన్ పల్లి ప్రాంతాల్లో లబ్దిదారులకు ఇళ్ల కేటాయింపులు చేశారు. అయితే పంపిణీ విషయంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు గత కొన్ని రోజులుగా బలంగా వినిపిస్తున్నాయి. పలువురు దరఖాస్తుదారుల వద్ద డబ్బులు తీసుకొని అధికారులు ఇళ్లు కేటాయించారని ఇప్పటికే ఫిర్యాదులు సైతం అందాయి. ఇందులో నాటి మహబూబ్ నగర్ అర్బన్ తహసిల్దార్, ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది మధ్యవర్తిని ఏర్పాటు చేసుకొని ప్రధాన పాత్ర పోషించారని బాధితులు చెబుతున్నారు.

### హాట్ బాక్స్ లు, కవర్లలో నగదు

దావత్‌లకు కాల్చిన మటన్, మందు, బిర్యానీ ఇక దివిటిపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలకు ధర ఎక్కువగా నిర్ణయించారు. ఇక్కడ ఇళ్లు అక్రమంగా కేటాయించాలంటే సుమారు రూ.5లక్షల వరకు వసూలు చేశారని బాధితులు చెబుతున్నారు. వీరన్నపేటలో రూ.4లక్షలు, మౌలాలిగుట్టలో రూ.3లక్షలు.. ఇలా ఒక్కో ప్రాంతానికి ఒక్కో ధర ఫిక్స్ చేసి కోరిన చోట్ల ఇళ్ల కేటాయింపులు చేశారని వార్తలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలోనే తమకు కూడా అదే పద్ధతిలో కేటాయిస్తామని నమ్మబలికి లక్షల రూపాయలు వసూలు చేశారని చెబుతున్నారు. హాట్ బాక్స్, కవర్లలో నగదును పార్టీల పేరుతో మందు, కాల్చిన మటన్, బిర్యానీలను తీసుకునే వారని బాధితులు ఆరోపిస్తున్నారు. పట్టా గురించి అడిగితే మాత్రం సమాధానం దాటవేసేవారని వెల్లడించారు. చివరకు ఎన్నికల కోడ్ అడ్డు వచ్చిందని తప్పించుకున్నారని ఇప్పుడు అడిగితే బదిలీపై వెళ్లిపోయామని సమాధానం ఇస్తున్నారని మొర పెట్టుకుంటున్నారు.

# ఐదు నెలలుగా జీతాల్లేవ్..

## పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



**టీ మీడియా, జూన్ 20,నిజామాబాద్ :** కాంగ్రెస్ పాలనలో సామాన్యుడి నుంచి ఉన్నత ఉద్యోగి వరకు కష్టాలు పడుతారు. నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. తాజాగా వేతనాల కోసం పారిశుద్ధ్య కార్మికులు గురువారం ధర్నాకు దిగారు. ఐదు నెలల నుంచి బకాయి పడిన వేతనాలుఇస్తేనే పనిలోకి వస్తామని తేల్చి చెప్పారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి పంచాయతీలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.వేతనాలు అడిగితే రేపు, మాపు అంటూ రోజులు గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కార్మికులు గురువారం కోటగిరి పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. నెలల కొద్దీ జీతాలు ఇవ్వకపోతే ఏం తినాలని, ఎట్లా బతకాలని మండిపడ్డారు. అక్కడి నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అక్కడ ధర్నా చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని నినాదాలు చేశారు.

# నిప్పుల కొలిమిలా ఢిల్లీ

## -తొమ్మిది రోజుల్లో 192 మంది

## నిరాశ్రయులు మృతి




**టీ మీడియా, జూన్ 20,న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ నిప్పుల కొలిమిలా మారింది. ఒకవైపు నీటి సంక్షోభం, మరోవైపు అత్యధిక ఉష్ణోగ్రతలతో ఢిల్లీవాసులు అల్లాడిపోతున్నారు. ఢిల్లీలో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఆ రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం రాత్రిపూట కూడా వాతావరణం చల్లబడడం లేదు. గత పద్నాలుగేళ్లలో ఎన్నడూ లేనంతగా రాత్రివేళ కూడా రాజధానిలో 35.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఇక నిరాశ్రయుల సంగతి సరేసరి. ఉండడానికి నీడ లేక.. ఫుట్‌పాత్‌లపైనే కాలం వెళ్లదీసేవాళ్లు ఎండవేడిమికి తట్టుకోలేక వందలాది మంది నిరాశ్రయులు మృతి చెందుతున్నారు. ఈ నెల జూన్ 11 నుంచి 19వ తేదీ వరకూ తొమ్మిది రోజుల వ్యవధిలో 192 మంది నిరాశ్రయులు చనిపోయారు. ఎన్జీవో సెంటర్ ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్ పేర్కొంది. గత ఐదేళ్లలో నమోదైన అత్యధిక మరణాలు ఇవే అని ఎన్జీవో స్పష్టం చేసింది. ఎన్‌జివో ఎగ్జికూటివ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అలెడియా మాట్లాడుతూ.. 'జూన్ 11 నుంచి 19వ తేదీ వరకూ .. కేవలం తొమ్మిది రోజుల్లో తీవ్రమైన ఎండల కారణంగా.. వడదెబ్బకు గురై ఢిల్లీలో 192 మంది నిరాశ్రయులు మృతి చెందారు.' అని ఆయన అన్నారు.

కాగా, గత ఐదేళ్లలో జూన్ 11 నుంచి 19 వరకూ ఢిల్లీలో ఎంతమంది నిరాశ్రయులు చనిపోయారో ఎన్‌జివో వివరించింది. 2019లో జూన్ 11 నుంచి 19 వరకూ 143 మంది చనిపోయారు. 2020లో 124 మంది, 2021లో 58 మంది, 2022లో 150 మంది, 2023లో 75 మంది, ఈ ఏడాది ఏకంగా 192 మంది నిరాశ్రయులు ప్రాణాలు కోల్పోయారు.

# నీట్-2024 లీక్ నిజమే..

- పోలీసులకు విద్యార్థి వాంగ్మూలం..
- సుప్రీంకు హైకోర్టుల్లో కేసుల బదిలీ..!




**టీ మీడియా, జూన్ 20, బీహార్:** ఎంబీబీఎస్ సహా వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్లకు ఏటా నిర్వహిస్తున్న నీట్ యూజీ-2024 పరీక్షలో అక్రమాలపై విద్యార్థులు, విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. తొలుత బీహార్‌లో నీట్-2024 ప్రశ్నపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలను కేంద్రం, నీట్ పరీక్ష నిర్వాహక సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తోసిపుచ్చాయి. కానీ పరీక్ష తేదీకి ముందు రోజే నీట్ పరీక్షా పత్రం తమ చేతికి వచ్చిందని ఇదే కేసులో బీహార్‌లో అరెస్టయిన విద్యార్థులు పోలీసుల విచారణలో అంగీకరించారు. నీట్-2024 లీకేజీ ఆరోపణలపై దర్యాప్తు కోసం బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకూ సిట్ అధికారులు 14 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో ఒక జూనియర్ ఇంజినీర్, ముగ్గురు నీట్ అభ్యర్థులు ఉన్నారు. ఈ నలుగురిలో ఓ నీట్ అభ్యర్థి.. జూనియర్ ఇంజినీర్‌కు మేనల్లుడని తెలుస్తోంది. సదరు నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థి పోలీసుల విచారణలో స్పందిస్తూ.. 'రాజస్థాన్ లోని కోటాలో నేను నీట్ కోసం ప్రిపేర్ అవుతున్నా. నాకు మా మామయ్య ఫోన్ చేసి, నీట్ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశా.. ఇంటికి రమ్మన్నారు. గత నెల ఐదో తేదీన నీట్ పరీక్ష జరగడానికి ఒక రోజు ముందు అంటే మే నాలుగో తేదీ రాత్రి నా మిత్రులతో కలిసి నా మామయ్య ఇంటికి వెళ్లా.. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారు. ఆ రాత్రంతా వాటిని కంఠస్థం చేశాం. ఐదో తేదీన పరీక్షా కేంద్రంలో మాకు ఇచ్చిన ప్రశ్నపత్రం.. ముందు రోజు మా మామయ్య ఇచ్చిన పేపర్ ఒక్కటే అని తేలింది' అని చెప్పారు. ఇదే విషయమై రాత పూర్వకంగా రాసివ్వడంతో నీట్ యూజీ 2024 అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది. ఇదిలా ఉంటే నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలపై గురువారం మరోమారు విచారించిన సుప్రీంకోర్టు.. దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై స్టే విధించింది. ఎన్టీఏ అభ్యర్థన మేరకు అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని హైకోర్టులను ఆదేశించింది. నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్ మీద జవాబివ్వాలని ఎన్టీఏ, కేంద్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అయినా ఎంబీబీఎస్ తదితర వైద్య కోర్సుల్లో అడ్మిషన్లకు నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను నిలువరించబోమని కూడా స్పష్టం చేసింది. బీహార్‌లో నీట్ పరీక్షా పత్రం లీకేజీ కోసం సంబంధిత ముఠా రూ.32 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తున్నది. అలా లీకైన ప్రశ్నపత్రం అందుకున్న విద్యార్థుల్లో ఒకరికి 720 మార్కులకు 185, మరొకరికి 300, మరో ఇద్దరికి 581, 483 మార్కులు వచ్చాయని తెలుస్తున్నది.

## గంగమ్మ గుడిలో చోరీ

**టీ మీడియా, జూన్ 20, మహానంది:** మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని గంగమ్మ గుడిలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేయడం జరిగిందని గుడి నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం అర్చకులు పూజలు నిర్వహించడానికి వెళ్లగా, ప్రధాన గేటుకు ఉన్న తలం పగలగొట్టి ఉన్నట్లు పేర్కొన్నారు. గుడిలో ఉన్న అమ్మవారి కిరీటం, కమ్మలు, హారం, కత్తి, గంట్ల, మైక్, అంపిలివేయర్ తదితర వస్తువులు అపహరించుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఈ ఘటనపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.



## నెట్ పరీక్ష కేంద్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం

### -కేరళ విద్యాశాఖ మంత్రి

**టీ మీడియా, జూన్ 20, కేరళ:** నీట్ రగడ కొనసాగుతున్న నేపథ్యంలోనే అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై యూజీసీ నెట్ జూన్ 2024 పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం కలకలం రేపింది. యూజీసీ నెట్ పరీక్ష రద్దు ఉన్నత విద్యా శాఖలో కేంద్ర ప్రభుత్వ అసమర్ధతను వెల్లడిస్తోందని కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు ఆరోపించారు. ఈ పరీక్ష రాసిన విద్యార్థుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం అడిగి తెలుసుకోవాలని ఆమె కోరారు. యూజీసీ నెట్ పరీక్షలో కొందరు అక్రమాలు జరిగాయనే అంశాలను లేవనెత్తారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణ చేపట్టారని అదే సమయంలో విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె కోరారు. మరోవైపు నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మోడీ సర్కార్ లక్ష్యంగా విరుచుకుపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రశ్నాపత్రాల లీకులను ఆపలేకపోయారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను బీజేపీ మాతృసంస్థ గుప్పిట్లో బంధించడంతో పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లీకులను ఆపాలంటే విద్యా వ్యవస్థను బీజేపీ మాతృసంస్థ చెర నుంచి విడిపించాలని పేర్కొన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్

### -మంజూరు చేసిన రౌస్ అవెన్యూ కోర్టు

**టీ మీడియా, జూన్ 20, ఢిల్లీ:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు భారీ ఉపశమనం లభించింది. ఆయనకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.లక్ష పూచీకత్తుపై ప్రత్యేక న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేశారు. కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై అవెన్యూ కోర్టు వెకేషన్ న్యాయమూర్తి బిందు గురువారం విచారణ జరిపారు. బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేజ్రీవాల్ శుక్రవారం విడుదలయ్యే అవకాశం ఉంది. రూ.లక్ష బెయిల్ బాండ్ చెల్లించిన తర్వాత ఆయన విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఆర్డర్‌పై 48గంటల పాటు స్టే విధించాలని ఈడీ కోరగా.. కోర్టు తిరస్కరించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మార్చి 21న కేజ్రీవాల్‌ను మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి ఆయన జూన్ 2న తిహార్ జైలులో లొంగిపోయారు.



## శ్రీవారి సన్నిధిలో కొనసాగుతున్న జ్యేష్ఠాభిషేకం..

### -ముత్యపు కవచంలో మురిపించిన మలయప్ప స్వామి

**టీ మీడియా, జూన్ 20, తిరుమల :** తిరుమల శ్రీవారి జ్యేష్ఠాభిషేకంలో భాగంగా రెండో రోజు గురువారం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామిముత్యపు కవచం ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మలయప్పస్వామి ఉభయనాంచారులతో కూడిన విగ్రహాలను శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి చేర్చి శాస్త్రోక్తంగా మహాశాంతి హెూమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కన్నులపండుగగా చేపట్టారు. సాయంత్రం స్వామివారు ముత్యపు కవచ సమర్పణ వేడుకగా జరిపించారు. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి ముత్యపు కవచంలో భక్తులకు దర్శనమిచ్చారు. సంవత్సరంలో ఒకసారి మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించే స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## జాతీయ నులి పురుగుల నివారణ నిర్మూలన దినోత్సవం

**టీ మీడియా, జూన్ 20, వెల్గటూర్ :** మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిపి కునుమల్ల లక్ష్మి-లింగయ్య ప్రారంభించి నులిపురుగుల వలన జరిగే నష్టాలను మరియు నివారణ కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు ఈ నివారణకు, ఆల్బెండజోల్, టాబ్లెట్లు వాడాలని మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ లవకుమార్ ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారి విజయ్, ఎంపీవో శ్రీనివాస్, సూపర్ వైజర్లు శ్రీనివాస్ చంద్ర లీల మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు మరియు ఏఎన్ఎమ్స్ జయప్రద, ఆశలు విజయ, శారద, భాగ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**టీ మీడియా, జూన్ 20, గోదావరిఖని ప్రతినిధి:** గోదావరిఖని కి చెందిన ముగ్గురు వ్యాపారస్తులు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నియామకం పొందారు. లయన్స్ క్లబ్ అనుబంధంగా గోదావరిఖని స్ఫూర్తి క్లబ్ నూతన కమిటీ లో భాగంగా అధ్యక్షులుగా లయన్ నార్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా లయన్ మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారిగా లయన్ కె. ప్రవీణ్ లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం, రీజియన్ చైర్ పర్సన్ లయన్ వేల్పూరి సంపత్ రావు ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని నియమించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నియామకం పొందిన వారిని జిల్లా కాబినేట్ సెక్రటరీ లయన్ శ్రీనివాసరావు, కోశాధికారి లయన్ ఇరుకుల్లా ఆనంద్, జోన్ చైర్ పర్సన్ లయన్ గుంత వినోద్, లయన్ టి.రామారావు, గోపాల్ రావు రవికుమార్ లు వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు.




## అసెంబ్లీ స్పీకర్‌గా సురామ పాధి..


**టీ మీడియా ,జూన్ 20 ఒడిశా:** అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ సీనియర్ నేత సురామ పాధి ఎన్నికయ్యారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో ప్రొటెం స్పీకర్ ఆర్పీ స్వైన్ ఆమె ఎన్నికను ప్రకటించి అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బాధ్యతలు అప్పగించారు. దీంతో బీజేడీకి చెందిన ప్రమీలా మల్లిక్ తర్వాత ఒడిశా స్పీకర్‌గా ఎన్నికైన రెండో మహిళగా పాధి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా సీఎం మోహన్ చరణ్ మాఝి, ఉప ముఖ్యమంత్రులు కేవీ సింగ్ డియో, ప్రవతి పరిదా, ప్రతిపక్ష నాయకుడు నవీన్ పట్నాయక్, ఇతర సభ్యులు పాధికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాధి మాట్లాడుతూ..సభా గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, నయాగఢ్ జిల్లాలోని రాన్ పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పాధి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ- బీజేపీ కూటమి ప్రభుత్వంలో సహకార మంత్రిగా పనిచేశారు.



## క్రీడా ప్రాంగణం స్థలం కబ్జా

### - కాపాడలంటూ అధికారులకు పిర్యాదు

**టీ మీడియా,జూన్ 20,జిన్నారం:** మండలం బొల్లారం మునిసిపల్ క్రీడ ప్రగాణం స్థలం కబ్జా అయితుందని,చర్యలు ఎప్పుడు తీసుకుంటారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడాప్రగాణం స్థలాన్ని కాపాడలంటూ అధికారులకు పిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారని బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి ఆరోపించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ సర్వే నెంబర్ 284లో గత కొన్ని నెలల క్రితం మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో 30 గుంటల భూమిని క్రీడాప్రాగణం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించారన్నారు. ఆ స్థలం కబ్జాకు గురైతున్న విషయం అధికారులు పిర్యాదు చేశామని అన్నారు. అధికారులు మాత్రం ఏదో నామ మాత్రంగా అధికారులు వచ్చి స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. అయన కూడా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అని ఆయన అన్నారు. ఇప్పటికే చాలావరకు బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం గురైందని అయన గుర్తు చేసారు. అయినప్పటికీ ఇటు మున్సిపల్, రెవిన్యూ, అటు హుడా అధికారులు పట్టించుకోవడం లేదని అయన ఏద్దేవా చేసారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ పరిధిలోని క్రీడాప్రాగణం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలాలను గుర్తించి, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలన్నారు. అలాగే ప్రభుత్వ స్థలాలను కబ్జా నుండి కాపాడాలని టీ. రవీందర్ రెడ్డి అధికారులను కోరారు.



OFFICE OF THE MUNICIPAL COUNCIL:BOLLARAM SANGAREDDY DIST.
bollarammunicipality@gmail.com

From
The Commissioner,
Bollaram Municipality,
Sangareddy Dist.

To
The Tahsildhar,
Jinnaram Mandal,
Sangareddy Dist

Lr.Roc.No.MCB/TPS/TKP/124/2022, Dt: 18.11.2022.

Sir,

Sub:- Bollaram Municipality – Town Planning Section – Demarcation of boundary allotted lands in Sy.No.284 situated at Bollaram Village, Jinnaram Mandal - Government Land -Site worked out Details for developmental activity in Bollaram Municipality – Request - Regarding.

Ref:- 1. File No.CDMA-D1/TKHH/10/2022-D1 section-Part(1)
2. Panchanama copy on Dated:10.06.2020.
3. Lr.No.B/2045/2022, Dt:19.07.2022 of Tahsildar, Jinnaram Mandal.

@@@@

With reference to the above subject cited, The Hon'ble Chief Minister has directed that a Telangana KreedaPranganam (TKP) shall be established in one acre land in every Ward of ULB across the State during 2022-23. The objective is to popularize the sports and games amongst youth and make Telangana State No.1 Sporting State to establish of TKP-U.

Accordingly with ref(2nd) cited above, the below mention lands were allotted to Bollaram Municipality from Revenue Department and Location Sketch Map from Mandal RI and Surveyor through Panchanama on Dt:10.06.2022 in Sy.No.284 situated at Bollaram Village, Jinnaram Mandal.

| Sl. No. | Site Location | Sy. No. | Near Sy.No | Extent (Ac.Gts) | Remaks |
|---|---|---|---|---|---|
| 1 | Balaji Nagar | 284 | 194 | 0.20 | Alligation from Pattadhar |
| 2 | Balaji Nagar | 284 | 161 | 1.00 | Alligation from Pattadhar |
| 3 | YSR Colony | 284 | 219 | 0.30 | Alligation from Pattadhar's about Road compensation |
| 4 | Beerappagadda | 284 | 231 | 0.27 | Alligation from Patta dhar |

Hence in view of the above, you are here by requested to instruct concern to demarcation and fixing up the boundary points on ground position which are lands allotted in Sy.No.284 situated at Bollaram Village, Jinnaram Mandal as per the Location Sketch Map to protect the existing open space in Bollaram Municipality and further development works will be carried out.

Yours faithfully,
Commissioner
Bollaram Municipality
Sangareddy Dist.

18 NOV 2022

Copy submitted to:
1. The District Collector, Sangareddy Dist. for favor of kind information.
2. The Additional Collector (LB), Sangareddy Dist. for favor of kind information.

## ఘనంగా రెవిన్యూ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 20, మహానంది:**
మహానందిలోని తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ రామచంద్రుదు ఆధ్వర్యంలో, ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు తాహసిల్దార్ రామచంద్రుని తో పాటు, విశ్రాంత తాహసిల్దార్ జనార్దన్ శెట్టి లను, బుక్కాపురం గ్రామానికి చెందిన రైతు నాగరాజును, రెవెన్యూ దినోత్సవం సందర్భంగా, సిబ్బంది సన్మానించారు. అనంతరం కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రామచంద్రుదు మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి, మొదటిసారిగా రెవెన్యూ దినోత్సవ ఉత్సవాలను, జరుపుకోవడం ఆనందకరంగా ఉందని, ప్రజలకు రెవెన్యూ వ్యవస్థతో విడదీయరాని బంధం ఏర్పడి ఉందన్నారు. డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రతి మనిషి పుట్టినప్పటి నుండి మరణించేవరకు, రెవెన్యూ శాఖ సహాయ సహకారాలు ముడిపడి ఉన్నాయన్నారు. రెవెన్యూ సిబ్బంది ప్రజల అవసరాల నిమిత్తం, కార్యాలయాలకు వస్తే వారికి సంబంధించిన ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే, అధికారుల దృష్టికి తీసుకొని పోయి, త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో ఏ వ్యవస్థకులేని అనుబంధం రెవెన్యూ వ్యవస్థకు ఉందని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, రెవెన్యూ వ్యవస్థకు సిబ్బంది ఉందని, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విశ్రాంత తహసిల్దార్ జనార్ధన్ శెట్టి మాట్లాడుతూ.. మొగల్ చక్రవర్తుల కాలం నుండి, రెవెన్యూ వ్యవస్థ అమల్లో ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థ గుండె లాంటిదని, ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామంటే గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సురేంద్ర నాథ్ రెడ్డి, ఆర్ ఐ శ్వేత, సూపరిండెంట్ రామకృష్ణ, వీఆర్వోలు చలమయ్య, సురేంద్ర, వెంకటరాముడు, శివ, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

### -ప్రకృతి రక్ష.. మానవాళి రక్ష..
### -చేయి చేయి కలుపుదాం.. మొక్కలు నాటుదాం..


**టీ మీడియా, జూన్ 20, మహానంది:**
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఎంఈఓ రామసుబ్బయ్య, నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి, పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను విద్యార్థులకు దత్తత ఇచ్చి, వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణను ఒక భాగంగా చేసుకోవాలని, మనవంతు బాధ్యతగా కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలన్నారు. మొక్కలను పెంచడాన్ని, పంచడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే ముందు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లమవుతాం అని అన్నారు. నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై, అవగాహన కల్పించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. అడవి శాఖ అధికారులు తమ వంతు సహకారం అందిస్తారన్నారని, ఈ అవకాశాన్ని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినియోగించుకొని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి సుబ్బారాయుడు, హరిత, శోభ బాయ్, శ్రీకాంత్, సుధా కుమారి, మాధవిలత, పార్వతమ్మ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విరాళం

### -అభినందనియం: ఎంపీడీఓ

**టీ మీడియా ,జూన్ 20 డిచ్ పల్లి:** మూడేళ్లుగా ఇందల్ వాయి మండలంలోని గండి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేసిన విరాళం ద్వారా నోటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందజేయడం అబినందనియమని ఎంపీడీఓ అనంత రావు అన్నారు. గురువారం ఇందల్ వాయి మండలంలోని గండి తండా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం అనిలా తనవంతుగా అందజేసిన విరాళం రూ.10000 రూపాయల తో నోట్ పుస్తకాలు, ఇతర స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ అనంత రావు పాల్గొని మాట్లాడుతూ.. గండి తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విరాళం ద్వారా నోటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు డాక్టర్ అనిలా అందజేయడం హర్షనియమని, పేద విద్యార్థుల పట్ల సామజిక బాధ్యతతో విరాళం అందించడం గొప్ప విషయమని, దీనివల్ల విద్యార్థుల తల్లిదండ్రుల మీద ఆర్థిక ఒత్తిడి తగ్గుతుందని, ఫలితంగా విద్యార్థుల హాజరు, వారిలో ఉన్న ప్రతిభ పెరుగుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు మెరుగు పడ్డాయని, రాబోవు రోజుల్లో మరింతగా అబివృద్ధి చేందుతుందని అయిన అశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందజేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుతరం ప్రధానోపాధ్యాయులు బండి పరమేశ్వర్, విద్యార్థులు డాక్టర్ ఎం అనిలా కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు , గ్రామ ప్రత్యేకాధికారి తాటి రాజీవ్, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ తోపాటు పాల్గొన్నారు.



## పట్టపగలే నగల షాపులో దోపిడి

**టీ మీడియా ,జూన్ 20 ,మేడ్చల్:** మున్సిపల్ పట్టణంలోని జగదాంబ జ్యువెల్లరీ షాపులో పట్టపగలే దొంగలు దోపిడికి పాల్పడ్డారు.. పోలీస్ స్టేషన్ పక్కనే గల జగదాంబ జ్యువెల్లరీ షాపులో గుర్తు తెలియని దుండగులు బుర్కా ధరించి షాపు యజమాని శేశారంపై కత్తితో దాడి చేశారు. అతడి చాతీపై పొడిచి షాపులోని నగలను తన బ్యాగ్ లో వేయమని అరిచాడు . అనంతరం నగల షాపులోని బంగారు అభరణణాలను దోచుకువెళ్లారు.. దుకాణానికి వచ్చిన ఇద్దరు దుండగుల్లల్లో ఒకరు బుర్కా ధరించాడు.. వారు పల్సర్ బైక్ పై వచ్చారు . బంగారం దుకాణంలో చోటు చేసుకున్న ఘటనపై సిసి ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి.. దీంతో దుండగుల ఫోటోలు వెలుగు చూశాయి.. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడ చేరుకొని వివరాలు సేకరించారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..





## దేవదాయ శాఖ మంత్రి కి మహానందీశుని ఆశీస్సులు

**టీ మీడియా, జూన్ 20, మహానంది:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిగా ఆనం రామ నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గురువారం మహానంది దేవస్థానం తరుపున ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఏఈవో ఓ.వెంకటేశ్వర్లు, వేద పండితులు రవిశంకర్ అవధాని మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. ఈవో స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయ శర్మలు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు జనార్ధన శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్లో పత్తి లారీ బోల్తా

**టీ మీడియా, జూన్ 20, మహానంది:**
నల్లమల్ల అడవి ప్రాంతంలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి మోత్కమన్ రైల్వే వంతెన సమీపంలోని దిమ్మెల మలుపు వద్ద ప్రమాదవశాత్తు లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం నంద్యాల నుండి గుంటూరుకు పత్తి లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు దిమ్మెల మలుపు వద్ద అదుపుతప్పి పడిందని ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదంలో లారీ స్వల్పంగా దెబ్బతిందని, డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు.

## ఏపీ శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణం

**టీ మీడియా, జూన్ 20, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేశారు. గురువారం రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుర్ నజీర్ గోరంట్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. రేపటి నుంచి రెండురోజుల పాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతుండడంతో ఎన్నికైన ఎమ్మెల్యేలలో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించనున్నారు. రేపు ఉదయం 9.46 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే ఎమ్మెల్యేలు ప్రమాణం చేయనున్నారు. కొత్తగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కొలువుదీరిన ప్రభుత్వం అసెంబ్లీలో మరోమారు అడుగుపెట్టనుంది.





## మందులు పంపిణీ చేసిన కార్పొరేటర్

**టీ మీడియా,జూన్ 20,గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో 33వ డివిజన్ లోని పలు కాలనీలలో అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకి విష జ్వరాలు ప్రబల గుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నులిపురుగులు పిల్లలకు 33 వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య దృష్ట్యా వైద్య సేవలు ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. సంవత్సరం నుండి 12 సంవత్సరాల పిల్లలకు మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీఈవో సునీత, స్టాఫ్ నర్స్ సోనీ, ఆశ వర్కర్లు సావిత్రి ,రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, నిర్మల, కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్, డివిజన్ మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# సింగరేణి విషయంలో ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోంది

## బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**టీ మీడియా ,జూన్ 20 ,హైదరాబాద్:** సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా.. ఉద్దేశ పూర్వకంగా కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. " 16 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే.. వాటితో ఏం చేస్తారని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన టీడీపీ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోడీకి లేఖ రాశారు. ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాలని వైజాగ్ స్టీల్ ప్లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంత గనిలేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అలవంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబరు 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు బీఆర్ఎస్ రక్షణ కవచంలా నిలిచింది" అని కేటీఆర్ అన్నారు.

# పట్టణంలో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలి

## ౧ బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :** తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఆరు గ్యారంటీలు అని చెప్పి పదవిలోకి వచ్చి ఎలాంటి గ్యారంటీలు అమలు చేయడంలేదు. తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెల లోపల రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇస్తామమని రేషన్ కార్డు ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి బస్సుల సంఖ్య తగ్గించి మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కి వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చురాము ఆధ్వర్యంలో పట్టణంలో పట్టణంలో ఉన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.వనపర్తి ఆర్టీసి బస్టాండ్లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడా లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కనీస సౌకర్యాలు మెరుగు పర్చాలి. నూతన మరుగుదొడ్లు నిర్మించాలి. బస్టాండ్లో గల షాపుల అద్దెలలో అక్రమాలు జరుగుతున్నందున విచారణ జరిపి సంబంధితలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నూతన రేషన్కార్డులు జారీ చేస్తామని హామి ఇచ్చారు. కానీ నేటివరకు ఇవ్వడంలేదు. వెంటనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి.వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ భవనం మరమ్మత్తుల నిమిత్తం గత ప్రభుత్వ హాయంలో నిధులు మంజూరు అయినందున అట్టి మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలి.వనపర్తి పట్టణానికి సమీపంలో వున్న తిరుమలయ్య గుట్టపై గల తిరుమలస్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచితే పర్యాటక కేంద్రంగా మార్చితే దీనితో చాలా మందికి జీవనోపాధితో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదవాతావరణం అందించినట్లవుతుంది.

ప్రధానమంత్రి (పి.యం. విశ్వకర్మ) చేతివృత్తుల వారికి ఋణాలు మంజూరుకై ఇదివరకే దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులకు ఎన్నికలు వచ్చినందున నిలిచిపోయిన ఋణాల మంజూరును వెంటనే మంజూరు చేయాలి.వనపర్తి పట్టణంలో డ్రైనేజీల మున్సిపాలిటి నిర్వహణ సరిగ్గా లేక చిన్న చిన్న వర్షాలకే డ్రైనేజీలు పొంగి పొర్లుతూ రోడ్లపై, వీధులలోకి వచ్చి మురుగువాసన వస్తు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే డ్రైనేజీలను సరిచేయాలి.వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోయి కొత్తబస్తాండ్, పొట్టిశ్రీరాములు విగ్రహం దగ్గర తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నందున అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. పట్టణంలో కొంత మంది యువకులు పెద్ద సౌండ్తో సైలెన్సర్స్ పెట్టుకుని త్రిబుల్ రైడింగ్తో పట్టణ ప్రధాన రోడ్లపై వేగంగా తిరుగుతున్నందున ట్రాఫిక్ పోలీసులు వెంటనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి.పట్టణంలో పాతబస్టాండ్ సమీపంలో లక్షల రూపాయలు పోసి నిర్మించిన ఎన్.టి.ఆర్. లలిత కళాతోరణం ప్రక్కనే కనకదుర్గ వైన్స్ వున్నందున నిరుపయోగంగా వున్నది. అట్టి వైన్ను అక్కడినుండి మరోచోటకు తరలించి కళాతోరణం వినియోగంలోకి తేవాలి.పట్టణంలో రోడ్లపై, మురికికాలువపై బిర్యాని సెంటర్లు, ఫాస్టుడ్ సెంటర్లు పెట్టి అపరిశుభ్రకరమైన ఆహారపదార్థాలను విక్రయిస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి కోరారు. అనంతరం నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి మాజీ వైస్ చైర్మన్ బాసెట్టి శ్రీను వాసులు, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, వనపర్తి జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా, రాష్ట్ర మహిళా మోర్చా బిజెపి మాజీ కౌన్సిలర్ జ్యోతి పద్మ, లక్ష్మి , వారణాసి కల్పన , వనపర్తి బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేంద్ర సాగర్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, రవి, శివ, గోవిందు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఆర్జీవన్ జిఎం



**టీ మీడియా జూన్ 20 గోదావరిఖని ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన కోయ శ్రీహర్ష ను గురువారం ఆర్ జి వన్ ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ తో ఆర్ జీవన్ జీఎం ఏరియా కు సంబంధించి భూసేకరణ అనుమతులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించి కలెక్టర్ తో చర్చించారు. ఆయన తోపాటు ఎస్టేట్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, సాంబశివరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులుగా నియమకం



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :** ఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ,ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల అనుసారం పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులుగా పెబ్బేరు పట్టణానికి చెందిన మందాపురం జయరాజ్ ని నియమించారు. ఎస్సి సెల్ అధ్యక్షులు జయరాజ్ మాట్లాడుతూ అసదుద్దీన్ ఓవైసీ కి, పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి అఫ్రోజ్ కి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్న నన్ను నమ్మి ఈ యొక్క పదవి బాధ్యతలు అప్పగించినదుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనార్టీ అందరికి ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

## మహానందిలో ప్రముఖులు పూజలు



**టీ మీడియా, జూన్ 20, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, న్యూఢిల్లీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్పెండిచర్ చిన్ మే గోట్ మరి, న్యూఢిల్లీ డిప్యూటీ అడ్వైజర్ ఆసీస్ పాండే, న్యూఢిల్లీ రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీ అరవింద్ కుమార్ గురువారం రాత్రి పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మహానంది తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, ఆలయ ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు నులిపురుగులు రాకుండా టాబ్లెట్ వేయించాలి



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిల్లలకు నులిపురుగులు రాకుండా ఆల్బెండజోల్ టాబ్లెట్ తప్పకుండా వేయించాలి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1ь19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ ను కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల వద్ద వేయించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ తప్పకుండా వేయించాలన్నారు.చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగులు రాకుండా సులభంగా నివారించాలి నీ వర్షాకాలంలో ప్రజలందరూ ఇంటి చుట్టుముట్టు ఉండే పరిసరాలు అంతా శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రభుత్వం సూచనలు సలహాలు మేరకు నులిపురుగులు రాకుండా పిల్లలను జాగ్రత్తగా ఉంచుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, బ్రహ్మం చారి, లక్ష్మీ, రవి యాదవ్, విభూతి నారాయణ, సుమిత్ర యాదగిరి, నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, తిరుపతయ్య, గోపాల్పేట్ మండలి ఇంచార్జ్ సత్యశిల రెడ్డి,తిరుపతి రెడ్డి, శ్రీరంగాపురం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, శశి రంజిత్, రాజశేఖర్, వెంకటేష్ సాగర్, సురేష్ గౌడ్, చిరంజీవి, ప్రకాష్ శ్రీధర్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి , ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ , డి ఐ ఓ డాక్టర్ పరిమళ ,డాక్టర్ వంశి , డెమో చంద్రయ్య ,ఎల్తేజికేటర్ మధు , బాలస్వామి ,సిహెచ్ఓ శ్రీనివాస్ , ఎంపీహెచ్వో అశోక్,చంద్రయ్య, సూపర్వైజర్ నరసింహారావు, మహేష్, హెల్త్ అసిస్టెంట్ రాజు, శ్రీనివాస్ , ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తైయ్ బజార్ వేలాన్ని రద్దు చేసి వసూలను ఆపాలి

## ౧ అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ డిమాండ్



**టీ మీడియా, జూన్ 20, వనపర్తి బ్యూరో :** వనపర్తి మున్సిపాలిటీ తయ్ బజారు వేలంలో, వసూళ్లలో గోల్ మాల్ గత కొన్ని సంవత్సరాలుగా కొందరు వ్యక్తులు కొందరు ప్రజాప్రతినిధులతో కుమ్మక్కై తక్కువ ధరకే వేలంలో కాంట్రాక్టు దక్కించుకొని చిరు వ్యాపారులపై దండేత్తి అధిక మొత్తంలో వసూలు చేసుకుంటున్నారు. అక్కడ మున్సిపాలిటీకి నష్టం చేకూరుస్తూ ప్రజలపై ఎక్కువ వసూలు చేస్తున్నారు. దీనిని అపాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ మున్సిపాలిటీలో అక్కడి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ కు సూచించి, తయి బజార్ వసూళ్లను మాఫీ చేసి చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించారని.

కనుక వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ కల్పించుకొని వనపర్తి మున్సిపాలిటీలు తై బజారు వేలాన్ని, చిరు వ్యాపారులతో వసూళ్లను ఆపాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.

చాలా సంవత్సరాలుగా మున్సిపాలిటీలో తయిబజార్ వేలం తక్కువగా పాడుతూ , చిరు వ్యాపారులతో సంతలో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ కొందరు మాఫియాగా తయారై మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని, అతి తక్కువ డబ్బులు మున్సిపాలిటీకి చెల్లిస్తూ బజార్లో చిరు వ్యాపారుల దగ్గర నిత్యం దౌర్జన్యంతో అధిక డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారనీ. పై బజారు కాంట్రాక్టర్లతో కొందరు ప్రజాప్రతినిధిలు కుమ్మక్కై తెలివిగా హరాజ్ ముందు కావాలని ఆపుతూ వారే తక్కువకు టెండర్లు వేస్తున్నారని, ఆ టెండర్లను కాన్సల్ చేసి ఆ డబ్బులు కూడా మున్సిపాలిటీయే భరించి, ఈ దోపిడిని ఆపాలని కోరుతున్నామనీ.

ఈ మధ్యనే మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఇది గమనించి మహబూబ్నగర్ పట్టణంలో తైయ్ బజార్ వేలాన్ని రద్దు చేయించి వసుళ్ళను కూడా ఆపే విధంగా చర్యలు తీసుకున్నారని అదే విధంగా వనపర్తిలో కూడా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులను రక్షించాలని ఐక్యవేదిక సూచిస్తూ డిమాండ్ చేస్తున్నది.ఇలాగైతే మున్సిపాలిటీ లోని జలగలను వారు చేసే ఆకృత్యాలను ఆపవచ్చని కోరారు .


టీ మీడియా (టోటల్ తెలుగు, డిజిటల్ మీడియా) ఆధ్వర్యంలో...

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

MEDIA

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook

హైదరాబాద్ ఇందిరాపార్క్/ అమరావతి వద్ద

ఒక్క రోజు దీక్షలు / డిమాండ్లు

-డిజిటల్ మీడియా నిబంధనలు 2021అమలు జరపాలి.

-నిబంధనలు మేరకు నడుస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

-ప్రింట్ /ఎలక్ట్రానిక్ లాగా డిజిటల్ మీడియా కి గుర్తింపు, సౌకర్యం లు కల్పించాలి

నోట్ :త్వరలో... తేదీలు , సమయం లు తెలుపగలము

ఇట్లు
శనగపాటి మురళీ కృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ మీడియా కుటుంబం
సెల్ :8498972434